గౌరారం కాల్వలో పిచ్చి మొక్కలను తొలగిస్తున్న రైతులు

చేయి చేయి కలిపారు.. కాల్వలను శుభ్రం చేసుకున్నారు

గోవిందరావుపేట, సెప్టెంబర్19 : ఎవరో వస్తారు, ఏదో చేస్తారని ఇన్నాళ్లూ ఎదురు చూసిన రైతులు పంట కాల్వలను శుభ్రం చేసుకున్నారు. మండలంలోని లక్నవరం సరస్సు ప్రధాన కాల్వల్లోని రంగాపురం కాల్వ ఆయకట్టులో వరి పొట్ట దశకు వచ్చింది. ఈ సమయంలో నీరు సమృద్ధిగా అందాల్సి ఉండగా కాల్వలో షిల్ట్, పిచ్చి మొక్కలు పెరుగడంతో నీరు రావడంలేదు. పంటను కాపాడుకునేందుకు రైతులు ఎకరానికి రూ.200తో పాటు మరో రూ.100 చొప్పున పోగు చేసి ప్రొక్లెయినర్ సాయంతో శుభ్రం చేయించారు. అలాగే చల్వాయి, గౌరారం చెరువు ఆయకట్టు రైతులు సైతం స్వచ్ఛందంగా తరలివెళ్లి పంట కాల్వలోని పిచ్చిమొక్కలను తొలగించుకున్నారు.

విదేశాల్లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

కృష్ణకాలనీ, సెప్టెంబర్ 19 : విదేశాల్లో ఉద్యోగ కల్పనకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి, కల్పన అధికారి అరూరి శ్యామల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్టర్డ్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ నుంచి అర్హత, నైపుణ్యం కలిగిన సెమీ స్కిల్డ్ కార్మికులకు ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చిందన్నారు. వివరాలకు WWW.tomcom.telangana.gov.in,TOMCOM 81252 51408, 91007982042, 9701078288 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

అక్టోబర్ 3 నుంచి ఓపెన్ స్కూల్ సప్లిమెంటరీ పరీక్షలు

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 19: ఓపెన్ టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు అక్టోబర్ 3 నుంచి 8 వరకు నిర్వహించనున్నట్లు డీఈవో ఎం రాజేందర్ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్ విద్యార్థులకు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు భూపాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 గంటల వరకు జంగేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యాసకులు సంబంధిత పాఠశాల కో-ఆర్డినేటర్ నుంచి హాల్ టికెట్ తీసుకోవాలని పేర్కొన్నారు.

బడుగు బహీన వర్గాల నాయకుడు మోదీ

కృష్ణకాలనీ, సెప్టెంబర్ 19: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రధాని మోదీ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిశిధర్‌రెడ్డి అన్నారు. మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గలీఫ్ అధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించగా ఆయన హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళాశక్తితో ఆర్థికాభివృద్ధి

మహాముత్తారం, సెప్టెంబర్ 19 : మహిళాశక్తి పథకంతో మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యమని ఐకేపీ ఏపీఎం రామకృష్ణ, ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని సావిత్రీబాయి పూలే సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా శక్తి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు పాడి గేదెలు, పెరటి కోళ్ల పెంపకంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డీపీఎం నారాయణ, ఏపీఎం వినేశ్‌రావు, మండల పశు వైద్యాధికారి అభిషేక్, టీజీపీ బ్యాంక్ మేనేజర్ తిప్పని సంతోష్, సీసీలు, వీవోఏలు, మండల సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

ఓటరు సవరణ పకడ్బందీగా ఉండాలి

రాష్ట్ర ఉప ఎన్నికల ప్రధాన అధికారి హరిసింగ్

సమావేశంలో మాట్లాడుతున్న హరిసింగ్

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 19: ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ఎన్నికల ప్రధాన అధికారి హరిసింగ్ అన్నారు. గురువారం సాయంత్రం ఐడీవోసీ కార్యాలయంలో జిల్లా, భూపాలపల్లి నియోజకవర్గ సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, బూత్ స్థాయి అధికారులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరినీ నూతన ఓటరుగా నమోదు చేయడానికి ఇంటింటా సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణలో నూతన ఓటరు నమోదు, ఓటరు చిరునామాలో మార్పులు, చేర్పులు, పోలింగ్ కేంద్రాల మార్పునకు అవకాశం ఉందని తెలిపారు. ఈ నెల 26 వరకు ఇంటింటా సర్వే ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అక్టోబర్ 19 నుంచి 28 వరకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితా పరిశీలనకు అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు. ముసాయిదా ఓటరు జాబితా అక్టోబర్ 29న ప్రకటిస్తామన్నారు. దానిపై నవంబర్ 28 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తామని, వచ్చిన అభ్యంతరాలను డిసెసెబర్ 24 వరకు పరిష్కరిస్తామని తెలిపారు. అభ్యంతరాల పరిష్కారం తర్వాత జనవరి 1న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రమరణ, జనవరి 6న తుది ఓటరు జాబితా ప్రకటించనున్నట్లు చెప్పారు. సమావేశంలో భూపాలపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మంగీలాల్, అన్ని మండలాల సహాయ రిటర్నింగ్ అధికారులు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిషారానికి సహకరించాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 19 : భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం సాయంత్రం ఆయన నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, ప్రగతి కార్యక్రమాలపై గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇతర శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో పర్యటిస్తున్న సందర్భంలో ప్రజల నుంచి చాలా విజ్ఞప్తులు వస్తున్నాయని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానన్నారు. సమస్యలు, వినతులపై తక్షణమే స్పందిస్తూ పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రోడ్లు, మంచి నీటి పైపులైన్లు, డ్రైనేజీ తదితర పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీరాజ్ అధికారులు సమావేశానికి ఆలస్యంగా రావడంతో వారిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు పరిశుభత్ర, ఆరోగ్యంపై అవగాహన

గోవిందరావుపేట, సెప్టెంబర్ 19 : మండలకేంద్రంలోని ప్రాథమిక, సెకండరీ పాఠశాల విద్యార్థులకు డెటాల్ బనేగా స్వస్థ్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా గ్రామాలయ, కార్పెడ్ సంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులకు పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి షఫీ మాట్లాడుతూ విద్యార్థులు చేతులను సబ్బుతో 20 నుంచి 40 సెకండ్లు శుభ్రం చేసుకోవాలని సూచించారు. అనంతరం డెటాల్ సబ్బులను ఎంఈవో గొంది దివాకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. స్వచ్ఛ విద్యాలయంపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెచ్ఎం రవిరామ్, ఉపాధ్యాయులు, సంస్థ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హ్యాండ్‌వాష్‌పై అవగాహన

మంగపేట : రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యచరణలో భాగంగా మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో గురువారం హ్యాండ్‌వాష్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సీడీపీవో ప్రేమలత, ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు కమల, చంద్రకళ, విజయలక్ష్మి, విజయకుమారి పాల్గొన్నారు.

'మహిళాశక్తి'పై అవగాహన

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 19 : మహిళాశక్తి పథకం మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని మండల పశు వైద్యాధికారి తిరుపతి అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని కాకతీయ మహిళా సమైక్య కార్యాలయంలో ఏపీఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని మహిళాశక్తి లబ్ధిదారులకు పాడి గేదెలు, కోళ్ల పెంపకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జీ సంతోష్, కే విజయలక్ష్మి, ఎంఎస్ అధ్యక్షురాలు సుమలత పాల్గొన్నారు.

'మేడిగడ్డ'లో మళ్లీ మొదలైన వరద ప్రవాహ అంచనా పరీక్షలు

మహదేవపూర్,సెప్టెంబర్ 19 : మేడిగడ్డ బరాజ్‌లో వరద ప్రవాహపు అంచనా పరీక్షలు తిరిగి ప్రారంభమయ్యాయి. ఎన్‌డీఎస్‌ఏ(నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ) సూచనల మేరకు ఈ నెల 11న వరద ప్రవాహ అంచనా పరీక్షలు ప్రారంభించగా, వరద ప్రవాహ తీరు మార్పులు లేకపోవడంలో నిపుణులు నిలిపివేసిన విషయం తెలిసిందే. కాగా గురువారం పుణేకు చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ నాగరాజు, వినాయక్, సీడబ్ల్యూపీఆర్ఎస్ సాంకేతిక నిపుణుల ఆధ్వర్యంలో ఏడీసీపీ(అకౌస్టిక్ డాప్లర్ కరెంట్ ప్రొఫెలర్) అనే పరికరాన్ని బోటుకు ప్రత్యేక పద్ధతిలో అమర్చి బరాజ్‌లోని అప్‌స్ట్రీమ్‌లో భారీ నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి వరద ప్రవాహాన్ని అంచనా కోసం పరీక్షలు చేపట్టారు. ప్రస్తుతం ఉన్న వరద ప్రవాహాన్ని నిపుణుల బృందం పరీక్షించింది. ఈ పరీక్షలు వరద ప్రవాహం తగ్గుతున్న, పెరుగుతున్న నీటి మట్టాల వద్ద పరీక్షించి తుది రిపోర్ట్‌ను పుణేలోని పీడబ్ల్యూపీఆర్‌సీ అందజేయనున్నారు. వీరి వెంట భారీ నీటిపారుదల శాఖ డీఈఈ సురేశ్, ఏఈఈలు, అధికారులు ఉన్నారు.

మేడిగడ్డ బరాజ్‌లో వరద ప్రవాహ పరీక్షలు చేస్తున్న శాస్త్రవేత్తలు

ఎక్ వేదికగా వైద్యాధికారికి కేటీఆర్ అభినందన

ఏటూరునాగారం, సెప్టెంబర్ 19 : మండలంలోని కొండాయిపల్లె దవఖాన వైద్యాధికారి ప్రణీత్ కుమార్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. రెండు రోజుల క్రితం ప్రణీత్ కుమార్ దొడ్ల సమీపంలోని వాగు దాటి మల్యాల, కొండాయి గ్రామాలకు వెళ్లారు. మల్యాల ఆశ్రమ పాఠశాలలో హెల్త్ క్యాంపు నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. కాగా, ప్రణీత్‌కుమార్ వాగు దాటుతూ వెళుతున్న ఫొటో పత్రికల్లో రావడం, సోషల్ మీడియాలో కూడా వైరలవడంతో కేటీఆర్ తన ఎక్స్ ఖాతా నుంచి వైద్యాధికారిని అభినందిస్తూ ట్వీట్ చేశారు.

ఎక్స్‌లో కేటీఆర్ చేసిన ట్వీట్

యూపీఎస్‌సీలో గిరిజన విద్యార్థి ప్రతిభ

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 19 : బుధవారం విడుదల చేసిన యూపీఎస్సీ ఫలితాల్లో అజ్మీరా బాలాజీనాయక్ ప్రతిభ చూపి అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఎంపికయ్యారు. భూపాలపల్లి మండలం గొల్లబుద్దారం గ్రామానికి చెందిన అజ్మీరా మాన్‌సింగ్ - సారమ్మ దంపతుల కుమారుడు బాలాజీనాయక్ నిరుపేద కుటుంబంలో జన్మించారు. తల్లిదండ్రులతో పాటు కూలీ పనికి వెళ్తూ ఉన్నతాభ్యాసం పూర్తి చేశాడు. బుధవారం విడుదలైన యూపీఎస్సీ ఫలితాల్లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఎంపికవడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శివసత్తులకు జీవన భృతి కల్పించాలి

ములుగురూరల్, సెప్టెంబర్ 19 : రాష్ట్ర ప్రభుత్వం జీవన భృతిని కల్పించాలని బహుజన పూజారుల శివసత్తుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బాబురావు మహరాజ్ డిమాండ్ చేశారు. గురువారం ములుగులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర సంస్కృతీసంప్రదాయాలకు నిదర్శనమైన శివసత్తులకు జీవన భృతితోపాటు ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి నిధులను కేటాయించాలన్నారు. తహసీల్దార్‌తో గుర్తింపు ధ్రువీకరణ పత్రాలు, ఇందిరమ్మ పథకం అమలు, దైవ ధర్నంలో వీఐపీ సౌకర్యం కల్పించాలని కోరారు. సమావేశంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు పోరిక సునిత, యువజన అధ్యక్షులు బీరెల్లి సంతోష్, కుంజా విజయకుమారి, మండల రాజమ్మ, బెత్తి స్వరూప, స్వర్ణ, కొండమ్మ, భుజేంద్ర, మంగమ్మ, ఉల్లె రమ, శారద, లక్ష్మి పాల్గొన్నారు.

పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

ములుగురూరల్, సెప్టెంబర్ 19 : జిల్లాలో విశిష్ట సేవలు అందిస్తున్న వయోవృద్ధులు, సంస్థలు పురస్కారాలకు హైదరాబాద్‌లోని మలక్‌పేట నల్గొండ క్రాస్ రోడ్డు బస్‌స్టాప్ పక్కనున్న దివ్యాంగుల సంక్షేమ భవనంలో దరఖాస్తు చేసుకోవాలని డీడబ్ల్యూవో శిరీష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పురస్కారాలు అందిస్తున్నట్లు తెలిపారు. పురస్కారాల ఫారమ్, కేటగిరి, అర్హత వంటి వివరాలకు www.wdsc.telangana.gov.inఅనే వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

సమస్యలు పరిష్కరించాలని డీపీవోకు వినతి

ములుగురూరల్, సెప్టెంబర్ 19 : ములుగు జిల్లా కేంద్రంలోని శ్రీనివాసకాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు సోమనాయక్, హట్కార్ సమ్మయ్య, రాహుల్, కుమార్‌పాడ్యా, తిరుపతి గురువారం డీపీవో దేవరాజుకు వినతపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కాలనీలోని ఖాళీ స్థలాల్లో తుమ్మ చెట్లు ఏపుగా పెరిగి దోమలు, పాములు, విషకీటకాలు వంటివి ఇండ్లలోకి వస్తున్నాయని తెలిపారు. సైడ్ కాల్వలు లేక మురుగు నీరు రోడ్లపైకి వస్తున్నట్లు తెలిపారు. పలు మార్లు జీపీ అధికారులకు తెలిపినా ఫలితం లేకుండా పోయిందన్నారు. వెంటనే స్పందించి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు డీపీవోను కోరారు. ఇందుకు డీపీవో సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

అర్హులను ఓటరుగా నమోదు చేయాలి

ములుగురూరల్, సెప్టెంబర్ 19 : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటరు వివరాలను పరిశీలించాలని ప్రత్యేకాధికారి బోయపాటి చెన్నయ్య అన్నారు. గురువారం ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి అధ్యక్షతన బీఎల్‌వోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు జడల్ పేట విద్యార్థులు ఎంపిక

చిట్యాల, సెప్టెంబర్ 19 : రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ముగ్గురు జడల్ పేట విద్యార్థులు ఎంపికైనారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసంతి తెలిపారు. వీరు ఈనెల 21, 22, 23 తేదీలలో రాజన్న సిరిసిల్లలో జరిగే పదవ రాష్ట్రస్థాయి తెలంగాణ సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. కాగా 10వ తరగతికి చెందిన పూజిత, 9వ తరగతికి చెందిన కె బిందుజ, 8వ తరగతి చదువుతున్న ఎండి అబూ బక్కర్ రాష్ట్రస్థాయి పోటీలో 8వ తరగతి చదువుతున్న చూపి జాతీయ స్థాయికి ఎంపిక అవ్వాలని విద్యార్థులను ఆకాంక్షించారు. ఈ మేరకు విద్యార్థులను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లింగయ్య, ఉపాధ్యాయులు మధు, లక్ష్మి, లావణ్య, శరత్ బాబు, రఘుపతి, రజిత అభినందించారు.

ఎఫ్ఎస్ఎన్ఎల్‌ను అమ్మేసిన కేంద్రం

రూ.320 కోట్లకు జపాన్ సంస్థకు విక్రయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19: కేంద్ర సర్కార్ మరో ప్రభుత్వరంగ సంస్థను అమ్మేసింది. వాటాల విక్రయంలో భాగంగా ఫెర్రో స్క్రాప్ నిగం లిమిటెడ్(ఎఫ్ఎస్ఎన్ఎల్)ని జపాన్‌కు చెందిన కోనాయికీ ట్రాన్స్‌పోర్ట్ కో లిమిటెడ్‌కు రూ.320 కోట్లకు విక్రయించింది. స్టీల్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ ఎఫ్ఎస్ఎన్ఎల్..ఎంఎస్‌టీసీ లిమిటెడ్‌కు చెందిన 100 శాతం సబ్సిడరీ సంస్థ. ఈ ఎఫ్ఎస్ఎన్ఎల్ విక్రయానికి కేంద్రం గతంలోనే నిర్వహించిన బిడ్డింగ్ ప్రక్రియకు రెండు బిడ్డింగ్‌లు టెక్నికల్‌గా అర్హత సాధించాయి. వీటిలో జపాన్‌కు చెందిన కోనాయికీ అత్యధికంగా రూ.320 కోట్ల బిడ్డింగ్ దాఖలుకు కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, హెచ్‌డీ కుమార స్వామి నేతృత్వంలోని ప్రత్యేక కమిటీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రిజర్వు ధర రూ.262 కోట్లుకాగా, బిడ్డింగ్ రూ.320 కోట్లు దాఖలవడంతో దీనికి మొగ్గుచూపింది కేంద్రం. మరో బిడ్ ఇండిక్ జియో రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్(చందన్ స్టీల్ లిమిటెడ్‌కు చెందిన సబ్సిడరీ సంస్థ) దాఖలు చేసినట్లు తెలిపింది. టోక్యో స్టాక్ ఎక్స్చేంజ్‌లో లిస్టైన కోనాయిక్ ట్రాన్స్‌పోర్ట్ కో లిమిటెడ్. సంస్థకు స్టీల్ రంగంలో 140 ఏండ్లకు పైగా అనుభవం ఉన్నది. 1979 నుంచి ఎఫ్ఎస్ఎన్ఎల్ స్టీల్ మిల్ సేవలను అందిస్తున్నది. పలు స్టీల్ ప్లాంట్ల నుంచి సేకరించిన స్క్రాప్ స్టీల్‌ను తిరిగి వినిమయంలో తెస్తున్నది సంస్థ.

హైదరాబాద్‌లో అల్ట్రావయలెట్

హైదరాబాద్, సెప్టెంబర్ 19: ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన మోటార్‌సైకిళ్ల తయారీ సంస్థ అల్ట్రావయలెట్... తాజాగా రాష్ట్రంలోకి అడుగు పెట్టింది. హైదరాబాద్‌లో తన తొలి షోరూంను గురువారం ప్రారంభించింది. దీంతో సంస్థకు ఇది ఐదో షోరూం కావడం విశేషం. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో, కో-ఫౌండర్ నారాయణ్ సుబ్రమణియమ్ మాట్లాడుతూ.. వ్యాపార విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో అడుగుపెట్టినట్లు, ఈ ఏడాది చివరినాటికి మొత్తం అవుట్‌లెట్ల సంఖ్యను పదికి పెంచుకోబోతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో అధిక మైలేజీని కోరుకుంటున్నవారిని దృష్టిలో పెట్టుకొని తొలి మాడల్ ఎఫ్77ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ బైకు సింగిల్ చార్జింగ్‌తో 320 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నదన్నారు. దీంట్లో 7.1 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన మాడల్ ధర రూ.2.99 లక్షలుగాను. 10.1 కిలోవాట్ల బ్యాటరీ మాడల్ రూ.3.99 లక్షలుగా నిర్ణయించింది. మరోవైపు, శుక్రవారం సంస్థ గంటకు 265 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోయే ఎఫ్99ని స్పోర్ట్స్ బైకును ఆవిష్కురించనున్నట్లు చెప్పారు. వచ్చే 2-3మూడేండ్లలో మరో 3-4 మాడళ్లను దేశీయ మార్కెట్లోకి విడుదల చేయనున్నట్లు ప్రకటించిన ఆయన... ఈ బైకులపై ఎనిమిదేండ్లు లేదా 8 లక్షల కిలోమీటర్ల వ్యారెంటీ కల్పిస్తున్నది.

సేల్స్‌ఫోర్స్ విస్తరణ

శాన్ ఫ్రాన్సిస్కో, సెప్టెంబర్ 19: కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ సేవల సంస్థ సేల్స్ ఫోర్స్..భారత్‌లో తన వ్యాపారాన్ని శరవేగంగా విస్తరిస్తున్నది. హైదరాబాద్‌తోపాటు బెంగళూరులలో ఉన్న సెంటర్లను ఆధునీకరించడానికి మరిన్ని పెట్టుబడులు పెట్టబోతున్నట్లు కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ అధికారి బ్రియాన్ మిల్హమ్ తెలిపారు. మరోవైపు, కంపెనీ దేశీయ హెడ్ అరుంధతీ భట్టాచార్య మాట్లాడుతూ..భారత్‌లో ఉద్యోగుల సంఖ్యను గడిచిన రెండేండ్లలో రెండింతలు పెంచినట్లు, ప్రస్తుతం 13 వేల మంది విధులు నిర్వహిస్తున్నారని, మరింత మందిని తీసుకునే అవకాశాలున్నట్లు చెప్పారు.

హెరిటేజ్ ఐస్‌క్రీం ప్లాంట్

హైదరాబాద్, సెప్టెంబర్ 19: ప్రముఖ పాల ఉత్పత్తుల సంస్థ హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్..తాజాగా తెలంగాణలో ఐస్‌క్రీం ప్లాంట్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించింది. షామీర్‌పేట్‌లో రూ.204 కోట్ల పెట్టుబడితో నెలకొల్పబోతున్నట్లు తెలిపింది. ఈ ప్లాంట్ ఏర్పాటునకు సంబంధించి కంపెనీ బోర్డు డైరెక్టర్లు సమావేశమై గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో ఐస్‌క్రీంకు పెరుగుతున్న గిరాకీని దృష్టిలో పెట్టుకొని ఈ యూనిట్‌ను నెలకొల్పాలని నిర్ణయించినట్లు, వచ్చే ఏడాది నవంబర్ నాటికి ఈ యూనిట్ అందుబాటులోకి రానున్నట్లు కంపెనీ వర్గాల వెల్లడించాయి.

వాణిజ్య

టప్పర్‌వేర్ దివాలా



ఆర్థిక సంక్షోభంలో ప్లాస్టిక్ కిచెన్‌వేర్ దిగ్గజం • అమెరికా కోర్టులో పిటిషన్ దాఖలు

తగ్గిన గిరాకీ, పెరిగిన పోటీతో కుదేలు • రూ.10వేల కోట్ల రుణ భారం

'దివాలా ప్రక్రియ అంటే సంస్థ మనుగడకు కావాల్సిన వెసులుబాట్లను కల్పించడమే. ఈ కంపెనీ ఎక్కడికీ పోదు. ఎప్పట్లాగే ఇకపైనా మా నాణ్యమైన ఉత్పత్తులు మార్కెట్‌లో లభిస్తాయి'

-లారీ అన్ గోల్డ్‌మన్, టప్పర్‌వేర్ అధ్యక్షుడు, సీఈవో

న్యూయార్క్, సెప్టెంబర్ 19: ప్రముఖ ప్లాస్టిక్ కిచెన్‌వేర్ బ్రాండ్ టప్పర్‌వేర్ దివాలా తీసింది. అమెరికా బ్యాంకర్‌ప్సీ కోర్టులో చాప్టర్ 11 బ్యాంకర్‌ప్సీ రక్షణను కోరుతూ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఆహార పదార్థాల నిల్వలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చిన ఈ సంస్థ.. ప్రస్తుత మార్కెట్‌లో నెలకొన్న పోటీని తట్టుకోలేక చతికిలపడింది. పర్యావరణ పరిరక్షణపై పెరిగిన అవగాహన, ప్లాస్టిక్ వినియోగంపై మారుతున్న కస్టమర్ల అభిప్రాయాలు సైతం టప్పర్‌వేర్ అమ్మకాలకు గండి కొట్టాయి.

80 ఏండ్ల కిందట..

అమెరికాలోని ఫ్లోరిడాలోగల ఓర్లాండో ప్రధాన కేంద్రంగా 1942లో టప్పర్‌వేర్ బ్రాండ్‌ను ఎర్ల్ టప్పర్ స్థాపించారు. 1946లో మార్కెట్‌కు వీటి ఉత్పత్తులు పరిచయమయ్యాయి. అప్పట్నుంచి టప్పర్‌వేర్ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతూ వచ్చింది. కానీ మార్కెట్‌లో పెరిగిన పోటీతో అమ్మకాలు తగ్గుముఖం పట్టడం ప్రారంభమైంది. క్లీనెక్స్, టెఫ్లాన్, ఇతర బ్రాండ్ల దూకుడు ముందు టప్పర్‌వేర్ నిలదొక్కుకోలేకపోయింది. ఇక డైరెక్ట్ సేల్స్ నుంచి వినియోగదారులు దూరం జరుగడం కూడా సంస్థ వ్యాపారాన్ని దెబ్బతీసిందని దివాలా పిటిషన్‌లో టప్పర్‌వేర్ పేర్కొన్నది.

పీకల్లోతు అప్పులు

దివాలా పిటిషన్ ప్రకారం టప్పర్‌వేర్‌పై రూ.10,000 కోట్ల (1.2 బిలియన్ డాలర్లు) రుణ భారం ఉన్నది. రుణదాతలతో చేసుకున్న ఒప్పందాలనూ ఇది మీరినట్టు తెలుస్తున్నది. అయితే సుమారు రూ.5,700 కోట్ల (679.5 మిలియన్ డాలర్ల) ఆస్తులు కూడా ఉన్నట్టు కంపెనీ చెప్తున్నది. ఇక ప్రస్తుతం సంస్థ ఉద్యోగుల సంఖ్య 5,500. భారత్‌తోపాటు 41 దేశాల్లో వీరంతా పనిచేస్తున్నారు. 4.65 లక్షల కస్సల్టెంట్లూ ఉన్నారు. ఫ్రీలాన్స్ బేసిస్‌లో దాదాపు 70 దేశాల్లో టప్పర్‌వేర్ ఉత్పత్తులను అమ్ముతున్నారు.

భారత్‌లో యథాతథంగానే..

అమెరికా దివాలా కోర్టులో పిటిషన్ దాఖలు చేసినప్పటికీ.. భారత్‌లో టప్పర్‌వేర్ యథాతథంగానే సాగుతాయని సంబంధిత వర్గాల నుంచి అందుతున్న సమాచారం. దేశీయంగానే టప్పర్‌వేర్ ఉత్పత్తుల తయారీ జరుగుతున్నది కాబట్టి.. అంతర్జాతీయ మార్కెట్‌లో తలెత్తిన ఇబ్బందులు ఇక్కడ ప్రభావం చూపబోవని వారంటున్నారు. అంతేగాక మునుపటిలాగే విస్తరణ ఉంటుందని, కస్టమర్ల అభిరుచులకు తగ్గట్టుగా నాణ్యమైన ఉత్పత్తులను మార్కెట్‌లోకి తెస్తామని చెప్తున్నారు. ఇప్పటికే గ్లాస్, స్టీల్ ఉత్పత్తులనూ టప్పర్‌వేర్ బ్రాండ్ అమ్ముతున్న విషయం తెలిసిందే.

దేశానికే ఆదర్శంగా స్కిల్ వర్సిటీ

- **కంపెనీలు, పారిశ్రామికవేత్తలు భాగస్వాములవ్వాలి: సీఎం రేవంత్**
- **దసరా తర్వాత కోర్సులు ప్రారంభం**

స్కిల్ యూనివర్సిటీపై సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి. చిత్రంలో మంత్రి శ్రీధర్ బాబు, వర్సిటీ చైర్మన్ ఆనంద్ మహీంద్రా

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (నమస్తే తెలంగాణ): తెలంగాణ యంగ్ ఇండియా స